www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం | 24 | జూన్ | 2026 | పేజీలు: 08


# విత్తన మేళాలో విత్తనాల పండుగ

## నాణ్యమైన విత్తనాలు అందించాలి: కలెక్టర్ చంద్ర శేఖర్





నల్గొండ, అక్షిత ప్రతినిధి : రైతులు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ చెప్పారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన విత్తనమేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విత్తన మేళాకు హాజరైన రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ..మిగతా 2లో



# సర్ పేరుతో బీజేపీ కుట్ర



సర్‌తోనే మమత ఓటమి

సర్‌పై బీఎల్‌ఏలకు అవగాహన శిక్షణ

మీనాక్షి నటరాజన్

సంగారెడ్డి, అక్షిత బ్యూరో : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్--ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా అందోల్ నియోజకవర్గ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) కోసం అవగాహన, శిక్షణ శిబిరం మంగళవారం సంగుపేట చౌరస్తాలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడానికి బీఎల్ఏలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దేందుకు కృషి చేయాలని, ప్రతి పౌరుడు తన ఓటు ..మిగతా 2లో

# ఓటరు జాబితాలో తప్పులుండొద్దు

## లోటుపాట్లకు తావివ్వొద్దు

## కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్, అక్షిత న్యూస్ : జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎటువంటి తప్పులు, లోటుపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని ..మిగతా 2లో

# మంచి విత్తనంతో అధిక దిగుబడి

## రైతులు విత్తన మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్, అక్షిత బ్యూరో : రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లాలోని మనోహరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను కలెక్టర్ ప్రారంభించి, విత్తన మేళాలో ..మిగతా 2లో

# సన్న వడ్లు సాగుకు మేలు

## పంట మార్పిడి చేయాలి

## సహజ వ్యవసాయ పద్ధతులు పాటించాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## వీర్నపల్లి రైతు వేదికలో విత్తన మేళా

## రైతులకు సన్న వడ్ల విత్తనాలు పంపిణీ

2



## సర్ పేరుతో బీజేపీ కుట్ర

మొదటి పేజీ తరువాయి...

హక్కును వినియోగించుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజాప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కాటా శ్రీనివాస్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తన మేళాలో విత్తనాల పండుగ

మొదటి పేజీ తరువాయి...

ఉందని, అంతేకాక రానున్న సీజన్లో  నీరు తగ్గే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని నీరు తక్కువ అవసరమయ్యే పంటలను సాగు చేయాలని, అలాగే మెరుగైన విత్తనాలు, మెరుగైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే సరైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఇలాంటి పరిస్థితులలో ఎలాంటి పంటలు వేసుకోవాలో, ఎలాంటి విత్తనాలు వాడాలో రైతు వేదికలలో వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలను తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 140 రైతు వేదికలలో విత్తనమేల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. వరి పండించే రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు ఆలోచించాలని, అలాగే వరిలో సన్న రకాల పండించాలన్నారు. ముఖ్యంగా వర్షం తక్కువగా ఉన్న సమయంలో ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కనగల్ మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్ పద్మ, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కనగల్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న హ్యాం రోడ్ల పైలాన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పైలాన్ తో పాటు, పరిసరాలు, రైలింగ్, సుందరీకరణ పనులపై ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు.

## ఓటరు జాబితాలో తప్పులుండొద్దు

మొదటి పేజీ తరువాయి...

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బూత్ లెవల్ అధికారులకు (బిఎల్ఓలు) సూచించారు. మంగళవారం హన్వాడ మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన బిఎల్ఓల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి బిఎల్ఓ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్ర పరిధిలోని ప్రతి ఇంటిని జూన్ 25 నుండి జూలై 24 వరకు సందర్శించి, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి వారి వివరాలను సేకరించాలని తెలిపారు. ప్రతి ఫారంపై ఓటరు తాజా ఫోటోను తప్పనిసరిగా అతికించాలని సూచించారు. ఓటర్ల వివరాలను సేకరించే సమయంలో వాటిని కచ్చితత్వంతో నమోదు చేయాలని, ఓటర్ల మ్యాపింగ్‌ను కూడా సక్రమంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 2002 ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాతో పోల్చి వివరాలను పరిశీలించాలని, ఏవైనా వ్యత్యాసాలు గుర్తించినట్లయితే సంబంధిత ధ్రువపత్రాలను సేకరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి సవరణలు చేపట్టాలని చెప్పారు. పాత, కొత్త ఓటరు జాబితాల మధ్య మిస్‌మ్యాచింగ్ కారణంగా ఆన్‌లైన్ ద్వారా నోటీసులు వచ్చిన వెంటనే సంబంధిత ఓటర్లకు వాటిని అందజేసి, అవసరమైన పత్రాలను సేకరించి వివరాలను నవీకరించాలని సూచించారు. మరణించిన, శాశ్వతంగా వెళ్ళిపోయిన, ఓటర్లను తొలగించే ముందు నోటీసులు ఇచ్చి భారత ఎన్నికల కమిషన్ నిర్దేశాలను అనుసరించి మాత్రమే చేయాలని, ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు ఓటు హక్కు పోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు.  ఓటర్ల పేర్లలో, అక్షర దోషాల్లో, ఇంటి చిరునామాల్లో తదితర వివరాల్లో మార్పులు అవసరమైన సందర్భాల్లో సరైన ధ్రువపత్రాల ఆధారంగా మాత్రమే సవరణలు చేపట్టాలని, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ కిష్టా  నాయక్, ఎంపిడిఓ యశోదమ్మ, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# మంచి విత్తనంతో అధిక దిగుబడి

మొదటి పేజీ తరువాయి...





గల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన అన్ని రకాల ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకు అందించేందుకు వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు.

రైతు వేదికలలో నిర్వహిస్తున్న ఈ విత్తన మేళాల్లో సన్న వడ్లు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డిఏపి వంటి ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయంలో యూరియాను అధిక మోతాదులో వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని, శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉండేలా తగిన నిల్వలు ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్‌లో జిల్లాలో సుమారు 4.18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే సుమారు 1 లక్ష  మెట్రిక్ టన్నుల అధిక ధాన్యం కొనుగోలు జరిగిందని పేర్కొన్నారు. రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించడానికి నాణ్యమైన విత్తనం అత్యంత కీలకమని, మంచి పంటకు విత్తనమే పునాది అని పేర్కొన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికార విక్రయ కేంద్రాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయకుండా, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలు, ధృవీకరించిన డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు సేకరించాలని సూచించారు.

విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు, ధృవీకరణ పత్రాలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు ఇవి ఉపయోగపడతాయని తెలిపారు.విత్తన మేళాల్లో రైతులకు అందుబాటులో ఉన్న వివిధ రకాల పంట వంగడాలు, వాటి ప్రత్యేకతలు, దిగుబడి సామర్థ్యం, తెగుళ్ల నిరోధకత వంటి అంశాలపై వ్యవసాయ అధికారులు పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు.

రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.వాతావరణ మార్పులు, అస్థిర వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే, వర్షాభావాన్ని తట్టుకునే వంగడాలపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు ఆర్థికంగా మరింత స్థిరత్వాన్ని పొందగలరని తెలిపారు.వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు పద్ధతులు, పంటల యాజమాన్యం, ఎరువుల వినియోగం, పురుగు మందుల నిర్వహణ వంటి అంశాలపై శిక్షణా కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సూచించారు.రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రాధాన్యత అని, నాణ్యమైన విత్తనాల సరఫరాలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు.

ప్రతి రైతు శాస్త్రీయ సాగు విధానాలను అనుసరిస్తూ, వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల సాగు చేపడితే దిగుబడులు పెరగడంతో పాటు వ్యవసాయ వ్యయాలు తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన విత్తనం, సరైన సాగు పద్ధతులు, సమయానుకూల వ్యవసాయ సలహాలతో రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఉద్యానవన పంటల సాగు ద్వారా రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని, వాటి ప్రయోజనాలపై గ్రామస్థాయి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో బావయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్ , సర్పంచ్ అనూష భాస్కర్ యాదవ్, ఏఎంసి చైర్ పర్సన్ కీర్తన విటల్ రెడ్డి, ఏడిఏ టెక్నికల్ వినయ్, ఏ డి ఏ నర్సాపూర్ సంధ్య, మండల వ్యవసాయ అధికారి  ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్లు సాగుకు మేలు

**పంట మార్పిడి చేయాలి**

**సహజ వ్యవసాయ పద్ధతులు పాటించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వీర్నపల్లి రైతు వేదికలో విత్తన మేళా**

**రైతులకు సన్న వడ్ల విత్తనాలు పంపిణి**






**రాజన్న సిరిసిల్ల, అక్షిత బ్యూరో :** రైతులు పంట మార్పిడిలో భాగంగా సన్న వడ్లు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాల కింద రైతు వేదికల్లో విత్తన మేళా ఈ నెల 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. పలువురు రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. రైతు వేదిక ఆవరణలో మొక్క నాటారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం, హాస్టళ్లలో సన్న బియ్యం వినియోగిస్తున్నారని, రేషన్ షాప్ లలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో స్వల్పకాలం పంటలు వేయాలని సూచించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సూచించిన బీపీటీ 5204, కేఎన్ఎం 7715, జై శ్రీ రామ్, ఆర్ ఎన్ ఆర్ 15048, డబ్ల్యూ జీఎల్ 44, కేఎన్ఎం 1638 హెచ్ఎంటీ సోన సన్న వడ్లు సాగు చేయాలని తెలిపారు. లైసెన్స్ ఉన్న షాప్ ల నుంచి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని, రసీదు పొందాలని సూచించారు. దానిని జాగ్రత్తగా భద్రపర్చాలని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగు కింద ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుందని, సబ్సిడీపై మొక్కలు, బిందు సేద్యం పరికరాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన మూడు ఏండ్ల తర్వాత దిగుబడి వస్తుందని, అంతర పంటలు సాగు చేయవచ్చని, అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు.  సహజ వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, రైతులు ఆ వైపు మళ్ళాలని పిలుపు నిచ్చారు. సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఇక్కడ సిబ్బంది ఉన్నారని తెలిపారు. రైతులకు వ్యవసాయ అధికారులు సహకారం అందిస్తారని వెల్లడించారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, మండల ప్రత్యేక అధికారి క్రాంతి, తహసీల్దార్ నారాయణరెడ్డి, సర్పంచ్ జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలే వినియోగించాలి

**హన్వాడలో విత్తన మేళా ప్రారంభించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**నకిలీ విత్తనాల విక్రేతలపై కఠిన చర్యలు**





**మహబూబ్ నగర్ ,అక్షిత న్యూస్:** రైతులు నాణ్యమైన, ధృవీకరించబడిన (సర్టిఫైడ్) విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. నకిలీ విత్తనాలు, గడువు తేదీ ముగిసిన విత్తనాలు కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, అక్రమాలకు పాల్పడే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

హన్వాడ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన విత్తన మేళాను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతో రైతు ముంగిట్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లాలోని రైతు వేదికలలో విత్తన మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఈ మేళాల ద్వారా రైతులకు నాణ్యమైన పంట విత్తనాలు, పప్పు దినుసుల విత్తనాలు, నూనె గింజల విత్తనాలు, కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అలాగే ఆధునిక వ్యవసాయ పద్ధతులకు అనుగుణంగా నానో యూరియా, నానో డి.ఏ.పీ. ఎరువులను ప్రదర్శించి రైతులకు అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు.రైతులు యూరియా ను మోతాదు కు మించి వాడకుండా నేల ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన వ్యవసాయ విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.

వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంతో పాటు రైతుల ఖర్చులను తగ్గించే దిశగా ప్రభుత్వం అనేక



చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. పి.ఏ.సి.ఎస్.ల (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు) ద్వారా కూడా ఎంపిక చేసిన రైతు వేదికల వద్దే ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతో రైతులు గ్రామ స్థాయిలోనే విత్తనాలు, ఎరువులు పొందగలరని, సమయం, రవాణా ఖర్చులు ఆదా అవుతాయని పేర్కొన్నారు.

అనంతరం కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులు, శాస్త్రీయ సూచనలు, వ్యాధి నివారణ చర్యలపై ఉద్యాన శాఖ రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కూరగాయల సాగుపై రైతులు అవగాహన పెంచుకొని అధిక దిగుబడులు సాధించాలని ఆమె ఆకాంక్షించారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్,జిల్లా ఉద్యాన అధికారి వేణుగోపాల్,జిల్లా సహకార అధికారి కృష్ణ,తహశీల్దార్ కిష్టా నాయక్, ఎం.పి.డి. ఓ యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు

# యూరియా "అధిక ధరేనయా"..

**పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు**

**పిఎసిఎస్‌లో ఒకలా, ప్రైవేట్ షాపులో మరోలా..**






**వలిగొండ/అక్షిత న్యూస్:** వలిగొండ మండలంలో యూరియా సరఫరా పై రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. వలిగొండ మండలంలోని నాగారం గ్రామంలో ఉన్న శ్రీనివాస ట్రేడర్స్ లో యూరియా బ్యాగ్ పై ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.266 కాగా, హమాలీ 10 రూపాయలతో కలిపి 277 రూపాయలు తీసుకోవాలి. కానీ ఇందుకు భిన్నంగా దుకాణంలో మాత్రం రూ.320 వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. ఇందుకు ఒక రైతు 5 బస్తాలకు గాను 1600 రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. అదనంగా బస్తాకు 40 రూపాయలు ఎక్కువ తీసుకుంటున్నట్లు రైతులు ఆరోపించారు. అధిక ధరల వసూళ్లతో పేద రైతులకు తీవ్రమైన భారం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సాగు సీజన్లో ఎరువుల కోసం ఎదురుచూస్తున్న రైతులు ఇలాంటి ఎదుర్కోవడం బాధాకరమని అన్నారు. అధికారులు తరచూ ధరల నియంత్రణపై మాట్లాడుతున్నప్పటికీ, నేల మీద పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. అనుమతులు ఉన్న దుకాణాల్లోనే ఇలా అధిక ధరలు వసూలు చేస్తే, రైతులకు నిజంగా రక్షణ ఎవరు అందిస్తారని ప్రశ్నించారు. ఈ ఘటనపై వెంటనే స్పందించి, దుకాణంపై తనిఖీలు జరిపి, రైతులను దోపిడి చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు వ్యవసాయ శాఖను కోరుతున్నారు.

# డిఆర్ సి సి టెండర్లను రద్దు చేయాలి

**ఏఐఎఫ్ టి యు న్యూ పక్షాన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం**

**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో డి ఆర్ సి సి టెండర్లలో అక్రమాలు జరిగాయని వెంటనే టెండర్లను రద్దు చేయాలని ఏఐఎఫ్ టి యు న్యూ పక్షాన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం డిమాండ్ చేశారు . డి ఆర్ సి సి టెండర్లను రద్దు చేయాలని సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ గతంలో ఇట్టి టెండర్ 18 లక్షల 50 వేల రూపాయలకు టెండర్ వేయగా , ప్రస్తుతం ఎనిమిది లక్షలకే టెండర్ వేశారని ఆరోపించారు. టెండర్ల కేటాయింపులో అవినీతి జరిగిందని గత గతంలో డిఆర్సిసి టెండర్లను మహిళా పొదుపు సంఘాల నిర్వహించగా ఆ తర్వాత నిబంధనల విరుద్ధంగా ఐటిసి కంపెనీ దక్కించుకొని కి శానిటరీ విభాగంలో ఒక ఇంజనీరింగ్ అధికారి దగ్గరికి అయిన వ్యక్తి కి టెండర్ ఇవ్వడం జరిగిందన్నారు .అనేక అక్రమాలు పాల్పడ్డాడని వారిపై ఫిర్యాదులు రాగా వారు ఇతర చోట్లకు బదిలీపై వెళ్లిన వ్యక్తిని పాలకవర్గం లేని సమయంలో బి నామి కంపెనీ పేరుతో కేవలం ఎనిమిది లక్షల టెండర్ దక్కించుకోవడం జరిగిందన్నారు. తిరిగి ఓపెన్ టెండర్ నిర్వహించి మహిళా సంఘాలకు




అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో చర్యలు తీసుకోకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో సలేంద్రి ఎల్లయ్య, సత్తయ్య,జక్కని సరవ్వ ,బండారి లచ్చవ్వ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై అవగాహనకు బాసరలో 2కే రన్

**ఎమ్మెల్యే, జిల్లా రెవెన్యూ అధికారి, సబ్ కలెక్టర్ సహా భారీగా పాల్గొన్న అధికారులు**

**ప్రజల భాగస్వామ్యమే లక్ష్యమని వెల్లడి**




**నిర్మల్ అక్షిత బ్యూరో, జూన్ 23:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం బాసరలో 2కే రన్ విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు బాసర పుష్కర ఘాట్ నుంచి ప్రారంభమైన ఈ 2కె,రన్, జ్ఞాన సరస్వతి ఆలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామారావు పటేల్ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్‌వో) నిర్మల్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, బాసర తాసిల్దార్ పవన్ కుమార్ తో పాటు భైంసా డివిజన్ పరిధిలోని అన్ని తాసిల్దారు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ( ఏ ఈ ఆర్ ), ప్రజాప్రతినిధులు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్వైజర్లు మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో నమోదు కావడానికి ప్రోత్సహించడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా సాగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటరు జాబితాల పరిశుద్ధీకరణ, నవీకరణ ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు వివరించారు.

# బాసర మహంకాళి ఆలయంలో చోరీ.. ఘటనాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**వెండి కిరీటం, హుండీ నగదు అపహరణ**

**ప్రత్యేక బృందాలతో దర్యాప్తు వేగవంతం**

**త్వరలోనే నిందితుల అరెస్ట్‌కు చర్యలు**



**నిర్మల్ అక్షిత బ్యూరో:** బాసరలోని సరస్వతీ అమ్మవారి ఆలయం పైఅంతస్తులో ఉన్న మహంకాళి ఆలయంలో జరిగిన చోరీ ఘటన కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు ఆలయ గేటును పగులగొట్టి అమ్మవారి వెండి కిరీటంతో పాటు హుండీలోని నగదును అపహరించి పరారయ్యారు. అనంతరం హుండీని వ్యాసగుడి సమీపంలో పడేసి వెళ్లినట్లు సమాచారం. మంగళవారం తెల్లవారుజామున పూజల కోసం ఆలయానికి చేరుకున్న అర్చకులు చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఘటనాస్థలాన్ని సందర్శించి పరిశీలించారు. చోరీ జరిగిన పరిస్థితులు, సేకరించిన ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీల వివరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసును అన్ని కోణాల్లో విచారించి నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆలయ భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్ఠం చేయడంతో పాటు భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో నిఘాను పెంచాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. కేసు ఛేదన కోసం ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని, త్వరలోనే నిందితులను పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పరిశీలనలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు రవీందర్ నాయక్, సమ్మయ్య, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది మరియు దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
బుధవారం | 24| జూన్ | 2026

# నాణ్యమైన విత్తనం.. అధిక దిగుబడికి పునాది

### రైతులు విత్తన మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**జనగామ అక్షిత బ్యూరో :** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాలి పిలుపునిచ్చారు. మంగళవారం, జిల్లాలోని నర్మెట్ట మండలంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను లికలెక్టర్‌లి ప్రారంభించి, విత్తన మేళాలో గల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్‌లి మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన అన్ని రకాల ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకు అందించేందుకు వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. రైతు వేదికలలో నిర్వహిస్తున్న ఈ విత్తన మేళాల్లో సన్న వడ్లు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డిఏపి వంటి ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయంలో యూరియాను అధిక మోతాదులో వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని, శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉండేలా తగిన నిల్వలు ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్‌లో జిల్లాలో సుమారు 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే సుమారు 1.5 లక్షల మెట్రిక్ టన్నుల అధిక ధాన్యం కొనుగోలు జరిగిందని పేర్కొన్నారు. రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించడానికి నాణ్యమైన విత్తనం అత్యంత కీలకమని, మంచి పంటకు విత్తనమే పునాది అని పేర్కొన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికార విక్రయ కేంద్రాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయకుండా, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలు, ధృవీకరించిన డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు సేకరించాలని సూచించారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రైతు వేదిక ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే మహిళా రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి, నిర్వహణ, విక్రయాల తీరును పర్యవేక్షించి, కేంద్రం మరింత సమర్థవంతంగా పనిచేసేలా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, సర్పంచ్ శ్రీధర్ గౌడ్, ఎంపీడీవో, ఏడీఏ, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేతలను వెంటనే విడుదల చేయాలి: విజయసారథి



**కురవి, అక్షిత బ్యూరో:** మానుకోటలో భూ పోరాటం సందర్భంగా అరెస్టైన సిపిఐ నేతలను కురవి పోలీస్ స్టేషన్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం విజయసారథి మాట్లాడుతూ, పేదల ఇంటి స్థలాల కోసం పోరాడుతున్న సిపిఐ నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. అరెస్టు చేసిన పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, కూరాకుల పాల్, మంద శంకర్, బాలాజీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గుడిసె వాసులకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే వరకు సిపిఐ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో భూ పోరాటాలను అణచివేయలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురవి టౌన్ కార్యదర్శి తురక రమేష్, కన్నెం వెంకన్న, బుడమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

### ఎంఇఓ చేతుల మీదుగా అందజేత




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** కల్లూరు మున్సిపాలిటీ కప్పల బంధం రోడ్డులో గల ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుకునే 84 మంది విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ దాతల సహకారంతో ఒక్కొక్క విద్యార్థికి ఐదు నోట్ బుక్స్ చొప్పున 420 నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ నివేదిత విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. పాఠశాల హెచ్ఎం వర్క రామారావు ఉపాధ్యాయులు విద్యార్థులు స్ఫూర్తి పౌండేషన్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉబ్బన బాబూరావు జల్ది రామకృష్ణ కొత్తపల్లి వెంకటేశ్వరరావు ఉబ్బన వేణుబాబు దామాల దయాకర్ రావు మలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్య తండలో నూతన బొడ్రాయి ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి అక్షిత ప్రతినిధి:** మండలంలోని సూర్య తండ గ్రామంలో నిర్వహించిన దుర్గమ్మ మరియు నూతన బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి, బొడ్రాయి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. అనంతరం గ్రామ పెద్దలు, భక్తులు, స్థానిక ప్రజలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు, ఇతర ప్రజాప్రతినిధులకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి సూర్య తండా సర్పంచ్ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డా.శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగించాలి




**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ పూర్వరూపం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా కల్వకుర్తి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు కార్యకర్తలు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీకి ఘనమైన నివాళులు అర్పించి పుష్పాంజలి సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ భారత స్వాతంత్రం కోసం పోరాటమే కాకుండా స్వతంత్ర భారతదేశంలో కశ్మీర్ విభజనను వ్యతిరేకిస్తూ ఈదేశంలో కాంగ్రెస్ హిందూ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ దేశవ్యాప్తంగా హిందువులలో చైతన్యం తీసుకురావాలని 1951లో అక్టోబర్ 21న భారతీయ జన సంఘ్ పార్టీని స్థాపించారు కాశ్మీర్లో రెండు జాతీయ జెండాలు రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధాన మంత్రులుకు వ్యతిరేకంగా ఏక్ దేశ్ మే దోనిషాన్ దోవిధాన్ దోప్రధాన్ నహి చలేంగా అంటూ ఉద్యమం తీసుకొచ్చి కాశ్మీర్ ముట్టడికి ప్రయత్నిస్తున్న సందర్భంలో కశ్మీర్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి అక్రమంగా నిర్బంధించి పోలీసుల నిర్బంధంలో 1953 జులై 23న అనుమానస్పద మృతి చెందారు ఇప్పటికీ ఆయన మృతి మిస్టరీగానే మిగిలిపోయింది తన జీవితమంతా భారతదేశ ఔనత్యానికి మరియు హిందువుల ఐక్యత కోసం పరితపించారు కాబట్టి ఆయన అడుగుజాడల్లో నడిచి ఆ మహానుభావుడి ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు...

ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్ బోడ నర్సింహా,కౌన్సిలర్ ఎనోగొంద రామకృష్ణ, సీనియర్ నాయకులు సూర్య కృష్ణ గౌడ్, సురేందర్ గౌడ్, గుండోజు గంగాధర్,జిల్లా బీజేవైఎం నాయకులు నరేష్ చారీ, పట్టణ ఉపాధ్యక్షులు అభి గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దారి పర్వతాలు, నాయకులు దేవర్ల మహేష్,హుస్సేన్,రాగిపాణి కాళిదాసు,తోడేటి అరవింద్ రెడ్డి,కొమ్మగొని సాకేత్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమావేశంకు వచ్చిన కేటీఆర్ ఘన స్వాగతం

### శేరిలింగంపల్లిలో గులాబీ జెండా ఎగరవేద్దాం..

### ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచలను ప్రతి ఒక్కరం పాటిద్దామని, క్షేత్రస్థాయిలోకి ఎస్ఐఆర్ పై అవగాహనను తీసుకువెళ్దామని ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు. పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక నేతలు ఎస్ఐఆర్ పై పని చేయాలని, వర్కింగ్ ప్రెసిడెంట్ సూచించినట్లుగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని కోరారు. మంగళవారం మియాపూర్ లో జరిగిన ఎస్ఐఆర్ , కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కు చిర్రా రవీందర్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా శాలువాతో సన్మానించిన ఆయన.. ఫోటో ఫ్రేమ్ ను అందజేశారు. కేటీఆర్ రాక సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసిన చిర్రా రవీందర్ యాదవ్, అనంతరం మాట్లాడుతూ.. కార్యకర్తలకు అండగా నిలిచే పార్టీ భారాస మాత్రమేనని చెప్పారు. సమావేశంలో సైతం కార్యకర్తలే పార్టీకి బలమని కేటీఆర్ చెప్పారని, కారు డ్రైవర్లు కార్యకర్తలు, ఉద్యమకారులేనని స్పష్టం చేశారని గుర్తు చేశారు. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే వరకు నిరంతరంగా కృషి చేయాలని కోరారు. కేటీఆర్ మార్గదర్శకంలో హైదరాబాద్ వ్యాప్తంగా గులాబీ ప్రభంజనం సృష్టిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

### మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### వీర్నపల్లి కేజీబీవీలో తనిఖీ




**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల



విద్యాలయంలో జిల్లా కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అక్కడి నుంచి కిచెన్ లోకి వెళ్లి బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ చార్ట్ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో పరిశీలించారు. స్టోర్ రూమ్ లో పప్పులు, నూనె, నెయ్యి, ఇతర పదార్థాల నాణ్యత, గడువు తేదీని తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నిల్వకు సంబంధించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు కచ్చితంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఆదేశించారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తరగతులకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలు శ్రద్ధగా చదువుకోవాలని తెలిపారు. పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి క్రాంతి, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ జ్యోత్స్న తదితరులు ఉన్నారు.

# కొడంగల్‌లో జరిగే సీఎం కృతజ్ఞత సభ విజయవంతం చేయాలి

### ఉద్యమకారుల ఫోరం చైర్మన్ తెలంగాణ ఆనంద్




**కరీంనగర్ అక్షిత న్యూస్:** ఈ నెల 28 న కొడంగల్ లో జరిగే సీఎం కృతజ్ఞత సభకు ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాల్లో గ్రామాలలో గతంలో ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కరీంనగర్ జిల్లా, తెలంగాణ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ తెలంగాణ ఆనంద్ పిలుపునిచ్చారు. డాక్టర్ సీమ సీనన్న నాయకత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి కుల సంఘాలు, ప్రజా సంఘాలు, కవులు, కళాకారులు, మేధావులు, యువకులు, వివిధ పార్టీలో ఉన్న ఉద్యమకారులు, స్వచ్ఛంద సేవ సంస్థలు, అనుబంధ సంఘాలు, మహిళ సోదరీ సోదరీమణులు ఉద్యమ నాయకులు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉద్యమకారులు పట్టణ ప్రాంతంలో ఉన్న ఉద్యమకారులు పెద్ద ఎత్తున తల్లి రావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆయన ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి విషయాన్ని తప్పకుండా పరిష్కారం చేసి దిశగా ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ముందుకు వెళు తున్న తరుణంలో ముఖ్యమంత్రికి కొడంగల్లో కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యమకారులందరు తప్పకుండా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు బిందు,పట్టణ అధ్యక్షురాలు సుజాత, పట్టణ కార్యదర్శి గుడ్డి రేఖ, ఉపాధ్యక్షురాలు తుమ్మలపల్లి రేణుక, ఉప్పరి శారద, చంద్రగిరి ప్రణీత, దేవర మహేష్, రవి యాదవ్, గండిపల్లి సతీష్, మధుసూదన్, శ్రీధర్ పాల్గొన్నారు.

# ఘనంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి:** మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సన్నిహిత అనుచరుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రజాసేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, లేతకుల రంగారెడ్డి, బందెల బాలరాజు, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, చిన్నల ఉప్పలయ్య, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, మచ్చ సత్యం, పుల్ల ఎల్లగౌడ్, ఆవుల కేశవ రెడ్డి, మాలోత్ వసుంధర్, మేకల మహేష్, తెరల సైదయ్య, ఎనగందుల యాదగిరి, చందు లక్ష్మన్, పుల్ల శ్రీనివాస్, ఈరెడ్డి చంద్రారెడ్డి, నేతవత్ మన్సూర్, నేతవత్ శ్రీధర్, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో పాటు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పెంచిన ఎరువుల పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే కేంద్రం ఉపసంహరించుకోవాలి

### యూరియా యాప్ ను రద్దు చేయాలి

### రైతు భరోసాను ఒకే దఫాలో అన్ని రకాల పంటలకు జమ చేయాలి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ




**రంగా రెడ్డి అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, పెంచిన ఎరువుల ధరలను, పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, యూరియా యాప్ ను రద్దు చేయాలని, రైతు భరోసాను ఒకే దఫాలో అన్ని రకాల భూములకు జూన్ 30వ తారీఖున రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల రెవెన్యూ ఆఫీసు (ఎమ్మార్వో) ముందు, రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొంతం మాధవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజు ధర్నా నిర్వహించి, ఎమ్మార్వో కు మెమోరండం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ హాజరై ప్రసంగించినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు టి.రామ్ రెడ్డి , వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులు శివరాల లక్ష్మయ్య , సిపిఐ పార్టీ మాజీ మండల కార్యదర్శి ములుగు నరసింహ , మాడుగుల మండల కార్యదర్శి తోలు ప్రసాద్, కోహెడ కార్యదర్శి రేఖ అండాలు , రైతు నాయకులు బి. ఎల్లేష్,ఎండి. ముజీబ్, అశోక్, వి రాము, ఏ అంజమ్మ, లక్ష్మీ, నిర్మల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గా రాయపూడి రామారావు, దుద్దేల పవన్ ఎన్నిక



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** నేలకొండపల్లిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో మండల సర్పంచ్ ల సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు గా రాయపూడి రామారావు( రాజారాం పేట సర్పంచ్) కార్యదర్శి గా దుడ్డేల పవన్ ( రామచంద్రపురం సర్పంచ్ ) ను కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ తనమీద నమ్మకం తో అధ్యక్షుడు గా నియమించినందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు సర్పంచ్ ల సమస్యల పరిష్కరం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్ నాయకులు నెల్లూరి భద్రయ్య బొడ్డు బొందయ్య మామిడి వెంకన్న నంబూరి రామారావు గుడిబోయిన వెంకటేశ్వర్లు సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భద్రాచలం మొబైల్ కోర్టును పునరుద్ధరించాలి

**భద్రాచలం బార్ అసోసియేషన్ డిమాండ్..**



**భద్రాచలం అక్షిత న్యూస్:** భద్రాచలంలోని మొబైల్ కోర్టును రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఆర్.టి. నంబర్ 70ని వెంటనే ఉపసంహరించుకోవాలని భద్రాచలం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కి బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రెవెన్యూ శాఖ మంత్రి పువ్వులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యేని కోరారు. దీనితో పాటు, 2019 తర్వాత ఎన్రోల్ అయిన న్యాయవాదులందరికీ ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డులను అందించాలని బార్ అసోసియేషన్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, సంయుక్త కార్యదర్శి తాత లలిత, మాజీ అధ్యక్షులు కోట దేవదానం, సీనియర్ న్యాయవాదులు గోడపర్తి నాగరాజు, రావి రామ్మోహన్, కె. అరుణ, నర్మదా, పడిసిరి శ్రీనివాసరావు, ఎం.వి. రమణ, విజ్జగిరి రవితేజ,కొత్తపల్లి రాంబాబు గాయత్రి న్యాయవాదులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న బి ఎల్ ఓ మూడు సంవత్సరాల డబ్బులను వెంటనే విడుదల చేయాలి



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** కొత్తకోట రెవెన్యూ అధికారులు అంగన్వాడి బిఎల్ఓ లకు పెండింగ్ లో ఉన్న మూడు సంవత్సరాల డబ్బులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వరమ్మ, మండల అధ్యక్షురాలు వనజ కుమారి డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి జిల్లా కొత్తకోట తాసిల్దార్ కార్యాలయం దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్సదగ్గర బి ల్ ఓ పనులను చేయించుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు గుర్తు చేశారు. చేసిన పనులకు డబ్బులు అడుగుతే బ్యాగులు ఇస్తున్నారని వారు ఆరోపించారు. ఆయాలు లేని సెంటర్లు లో టీచర్స్ బిఎల్ఓ డ్యూటీలు ఎలా చేయాలని వారు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ఫ్రీ ప్రైమరీ పీఎం శ్రీని అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు 18 వేల వేతనము పెంచుతామని పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని నేటికీ అమలు కావడం లేదని విమర్శించారు. ప్రతి నెల ఒకటో తేదీన అంగన్వాడీలకు వేతనాలను చెల్లించాలని కోరారు. ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు పిల్లలకు 5 రూపాయలు గర్భిణీ బాలింతలకు 10 రూపాయలకు పెంచాలని టీచర్స్ హెల్పర్స్ కు ప్రభుత్వ పథకాలను అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, పార్వతి, ప్రసన్న, రేవతి, మమత, బాలేశ్వరమ్మ, నిర్మల, మాధవి, ఖలిక, అన్నపూర్ణ, తస్లీమ్, దీనమ్మ, విక్టోరియా, అలివేల, విజయలక్ష్మి, ఉష తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

**నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు**

**220 మంది విద్యార్థులతో మాదకద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ**

**గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు**




**ములుగు, అక్షిత ప్రతినిధి:** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ విద్యార్థి దశలో విద్యపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని జిల్లా సంక్షేమ అధికారిణి ఇ.పి. ప్రేమలత పిలుపునిచ్చారు.

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో




భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా వారంరోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ నర్మద అధ్యక్షతన విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారిణి ఇ.పి. ప్రేమలత మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్రమశిక్షణ, మంచి అలవాట్లు, పట్టుదలతో కూడిన కృషి ద్వారానే ఉత్తమ వ్యక్తిత్వం నిర్మితమవుతుందని, ప్రతి విద్యార్థి బాధ్యతాయుత పౌరుడిగా ఎదగాలని అన్నారు.

జిల్లాలో బాల్య వివాహాల రహిత గ్రామాలుగా గుర్తించిన 26 గ్రామపంచాయతీలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి కేంద్రం, చైల్డ్ హెల్ప్‌లైన్, ఉమెన్ హబ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గిరిజన, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వినియోగం విస్తరించకుండా ప్రజల్లో చైతన్యం కల్పించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ ఎయిడ్ చీఫ్ మేకల మహేందర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, వాటిని కలిగి ఉండటం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే. ఓంకార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు బాలల ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, ఎక్కడైనా మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయం గుర్తిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో 220 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనపై సామూహిక ప్రతిజ్ఞ చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని సర్టిఫికెట్లు పొందాలని నిర్వాహకులు సూచించారు.

ఈ కార్యక్రమంలో మిషన్ కోఆర్డినేటర్ రమాదేవి, ఎస్పై-2 ఇమ్మానుయేల్, నషా ముక్త్ భారత్ అభియాన్ కోఆర్డినేటర్ నాగేంద్ర, ఎఫ్ఆర్‌వో గణేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్‌నీనో ప్రభావం... పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలి

**కలెక్టర్**

**నీటి లభ్యత ఉన్న రైతులు సన్న వడ్లు, వర్షాభావ ప్రాంతాల్లో పప్పు దినుసులు సాగు చేయాలి**

**జూన్ 23 నుంచి 30 వరకు రైతు వేదికల్లో సబ్సిడీ విత్తనాల పంపిణీ**

**సహజ వ్యవసాయంతో ఆదర్శంగా నిలిచిన రైతు శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ హైమావతి**



**సిద్దిపేట, అక్షిత బ్యూరో :** జిల్లాలో ఎల్‌నీనో ప్రభావం ప్రారంభమైన నేపథ్యంలో రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. నీటి వనరులు సమృద్ధిగా ఉన్న రైతులు సన్న వడ్ల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని, వర్షాభావ పరిస్థితులు ఉన్న ప్రాంతాల్లో పప్పు దినుసులు, నూనెగింజలు, మిల్లెట్స్, కూరగాయల పంటలు సాగు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు జూన్ 23 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల ద్వారా విత్తనాల పంపిణీ చేపట్టిందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారత వాతావరణ శాఖ ఎల్‌నీనో ప్రభావంపై హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో వర్షపాతం సాధారణ స్థాయిలో ఉండకపోవచ్చని, వరి పంట సాగు చేసే రైతులు జాగ్రత్తగా వ్యవహరించాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు నీటి పారుదల సౌకర్యం ఉన్న రైతులు ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలను సాగు చేయాలని సూచించారు. అనంతరం క్లస్టర్ పరిధిలోని రైతు చిన్ని శ్రీనివాస్ రెడ్డి 10 ఎకరాల్లో సహజ పద్ధతిలో సాగు చేస్తున్న అరటి, బొప్పాయి, కోకో, మునగ తోటలను కలెక్టర్ పరిశీలించారు. రసాయనాలు ఉపయోగించకుండా ఎరువుల తయారీ, సూక్ష్మ నీటి పారుదల విధానాలపై రైతు వివరించగా, ఆయనను అభినందించారు. సహజ వ్యవసాయంలో ఆదర్శంగా నిలిచి ఇతర రైతులకు స్ఫూర్తిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, ఏఈఓ మీరా, సర్పంచ్‌లు అమ్ములు వెంకటయ్య, మౌనిక నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సృజన సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం వసతి గృహంలో నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలి

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**







**వికారాబాద్, అక్షిత బ్యూరో:** పూడూర్ మండలం ఎనికెపల్లి సమీపంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల, వసతి గృహంను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంటకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వంట, నిత్య అవసరాల సరుకుల నిల్వ గదులను పరిశీలించి పాఠశాల ఆవరణలో కనీస వసతులపై అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వసతి గ్రహంలో కనీస వసతులతో పాటు డ్రైనేజ్, చిన్న చిన్న మరమ్మత్తు పనులకు సంబంధించి అంచనాలను రూపొందించి నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. వసతి గృహ పరిసరాలు అదేవిధంగా వంట, సరుకుల నిల్వ గదిని పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల/ కళాశాల తరగతి గదులను సందర్శించి విద్యార్థుల సంఖ్య పై కలెక్టర్ ఆరా తీశారు.

అనంతరం ఆవరణలో ఔషధ మొక్కలను పరిశీలించి వాటి సంరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను సూచించారు కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాధికారి మహమ్మద్ అబ్దుల్ ఘని, తహసిల్దార్ విజయ్, పంచాయతీ రాజ్ ఎఇ మధుసూధన్, వార్డెన్ విజయలక్ష్మీ, సర్పంచ్ దయాకర్, ఉన్నారు.

# పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివి

**హెచ్ శైలేంద్ర**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** జగతిలో విద్యను మించిన సంపదలేదని అట్టి విద్యారంగంలో పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు మరువలేనివని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హెచ్ శైలేంద్ర అన్నారు.

మల్లన్నపాలెం పాఠశాలకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఇరవై కుర్చీలు సమకూర్చిన సందర్భముగాఏర్పాటైన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శైలేంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య కుర్చీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ కు అందజేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులనమోదుకు సమాజం సహకరించాలని పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎస్టిపిఎటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య కోరారు.ఈ సందర్భముగా పూర్వప్రాథమిక విద్యలో చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ కోలేటి వెంకటేశ్వర్లు మాజీసర్పంచ్ చిలకల రామకృష్ణ పాఠశాల కమిటీ చైర్మన్ కోనంగి నాగమణి పాఠశాల ఉపాధ్యాయులు ఉష శ్రీ, లలిత నరసింహారావు సంస్కృతి పమ్మిఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతలప్రసాద్ పమ్మి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ఎస్ఎఫ్ఐ**

**ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి ఎస్ఎఫ్ఐ...**

**ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కొప్పుల రవీందర్...**




**భద్రాచలం అక్షిత న్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యా రంగ సమస్యలపై మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రమాదేవి కి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొప్పుల రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని అన్నారు. పెరుగుతున్న ఫీజులను నియంత్రించేందుకు ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, టైలు, బెల్టులు, షూస్ తదితర వస్తువులను తమ సంస్థల ద్వారానే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తేవడం సరికాదని పేర్కొన్నారు. ఇటువంటి దోపిడీ విధానాలను ప్రభుత్వం అరికట్టి, విద్యార్థులు ఎక్కడైనా కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ కల్పించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా అనేక మౌలిక సమస్యలు కొనసాగుతున్నాయని, తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు, ఫర్నిచర్, విద్యుత్, శుభ్రత వంటి కనీస సౌకర్యాలను ప్రభుత్వం వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ద్వారానే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ విద్యను పరిరక్షించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంఈఓకు అందజేసిన వినతిపత్రంలో కోరారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందువర్ధన్, సాయికుమార్, కిషోర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జులై 2న ఉప్పల్ బగాయత్ కార్యక్రమానికి తరలిరండి

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్, దేవరకద్ర నియోజక వర్గం ఇంచార్జీ దామోదర్ గౌడ్**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** జులై 2న ఉప్పల్ బగాయత్ కార్యక్రమానికి తరలి రండని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్, దేవరకద్ర నియోజక వర్గం ఇంచార్జ్ దామోదర్ గౌడ్ లు అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కొత్తకోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టి ర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు భూపోరాటం కార్యక్రమం తీసుకోవడం జరిగిందని తెలిపారు. జులై 2న ఉప్పల్ బగాయత్ లో జరిగే భూ పోరాటాన్నికి తెలంగాణ ఉద్యమ కారులు, తరలి రావాలని పిలుపునిచ్చారు. భూ పోరాట దేవరకద్ర నియోజకవర్గం తెలంగాణ ఉద్యమ కారులకు తెలంగాణలో దగాపడ్డ కళాకారులకు తెలంగాణ ఉద్యమాన్ని ప్రపంచానికి చూపించిన జర్నలిస్టు మిత్రులకు తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి హైదరాబాద్ నడి బొడ్డున ఉప్పల్ బగాయత్ లో 250 చదరపు గజాల స్థలాన్ని తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన పేరుతో ఒక కమిటీ వేసి నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేని కేశవరావు ను ఆ కమిటీలో పెట్టడం సరైనది కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేని ఫేస్ట్ లో పెట్టిన విధంగా ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం, తెలంగాణ రక్షణ సేన జిల్లా సీనియర్ నాయకులు దాసరి విజయ్ ముదిరాజ్, ఎంకె నిజాం, శ్యామ్ ,కరాటే, శ్రీను,మోహన్, తెలంగాణ ఉద్యమ కారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురంలో మోదీ 12 ఏళ్ల సుపరిపాలన వేడుకలు

**శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నిర్వహణ**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన పురస్కరించుకొని మొక్కలు నాటి,శ్యాం ప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం నిర్వహించడరు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కల రాజు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఈ దేశ ప్రధాని అయిన తర్వాతే అంత్యోదయ సిద్ధాంతం తో సబ్కా సాత్ సబ్కా విశ్వాస్ సబ్కా వికాస్ అనే విధానంతో ప్రతి చిట్టచివరి వ్యక్తికి ఆర్థిక అభివృద్ధి ఫలాలు అందాలనే లక్ష్యం తోటి పనిచేస్తున్న వ్యక్తి నరేంద్ర మోడీ అని మాట్లాడారు. అనంతరం శ్యాంప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివస్ దినోత్సవం సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య మండల ఇంచార్జ్ కొరివి శంకర్ బిజెపి సీనియర్ నాయకులు ఏళ్ల సంజీవరెడ్డి రాపోలు స్వామి సిరిపురం ఉపసర్పంచ్ మాదుదుర్ల అనూష రమేష్ మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ మండల ఉపాధ్యక్షుడు బట్టే రమేష్ అక్కెనపల్లి సైదులు పొడాల లక్ష్మీ బడుగు యాదగిరి రాపోలు విశ్వనాథం ఏలే వెంకటనర్సు గజం సత్యనారాయ తుంగ శివ కొంగరి వెంకటేశం గోషిక రథ తదితరులు పాల్గొన్నారు

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి అక్షిత ప్రతినిధి : అర్హులైన ఓటర్లందరినీ జాబితాలో చేర్చడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ఈ కార్యక్రమం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. సోమవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో జూన్ 25 నుండి అక్టోబర్ 1 వరకు నిర్వహించనున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన ఓటరు జాబితా రూపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. మరణించిన వారి పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డబుల్ ఓట్లు, అర్హత లేని నమోదులను తొలగించడం ద్వారా స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించడం ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 2,75,570 మంది ఓటర్లు, 316 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జూన్ 25వ తేదీ నుంచి ప్రతి ఓటరికి ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసే విధంగా బూత్ లెవల్ అధికారులు చర్యలు చేపడతారని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 82 శాతం ఓటర్ల మ్యాపింగ్ పూర్తి అయినట్లు వెల్లడించారు. ఓటర్లు తమ వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో జాగ్రత్తగా నమోదు చేసి, సంబంధిత గుర్తింపు కార్డులతో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల తరఫున నియమించబడిన బూత్ లెవల్ ఏజెంట్లు కూడా ఈ ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేస్తారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ అనంతరం జులై 31వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, అనంతరం ఆగస్టు 30 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, సెప్టెంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాలను పరిష్కరించి తుది ఓటరు జాబితా అక్టోబర్ 1న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఓటరు ఒక పోలింగ్ కేంద్ర పరిధిలో మాత్రమే నమోదు కావాలని, ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాలు లేదా పోలింగ్ కేంద్రాల్లో ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. సరైన సమాచారం ఇవ్వకుండా తప్పుడు సమాచారం ఇచ్చిన చట్టపరమైన చర్యలు ఎదుర్కోక తప్పదని తెలిపారు. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం నిర్వహణ కోసం 316 మంది బీఎల్ఓలకు ఇప్పటికే శిక్షణ అందించామని, అవసరమైన గుర్తింపు కార్డులు, సామగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితాల ప్రక్షాళనకు సంబంధించిన ఈ ప్రక్రియను ప్రజలందరూ విజయవంతం చేయాలని, ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సరిచూసుకొని సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

### విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

### జవహర్‌నగర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్ హేమంత్ సహదేవరావు



ములుగు, అక్షిత ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సూచించారు.

మంగళవారం వెంకటాపురం మండలంలోని జవహర్‌నగర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్, పాఠశాల నిర్వహణ, బోధన విధానాలు, విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలను పరిశీలించారు. పాఠశాలలోని కెమిస్ట్రీ, బయాలజీ, ఇంగ్లీష్ ల్యాబ్‌లను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల్లో ప్రయోగాత్మక విద్యపై అవగాహన పెంపొందించేలా ల్యాబ్‌లను సమర్థవంతంగా వినియోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సైన్స్ విద్యను కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా, ప్రాక్టికల్ పరిజ్ఞానంతో అనుసంధానం చేయాలని పేర్కొన్నారు.

లైబ్రరీని సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తి పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పఠనం ద్వారా విజ్ఞానం, భాషా నైపుణ్యాలు, ఆలోచనా శక్తి పెరుగుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రణాళికాబద్ధంగా బోధన నిర్వహించాలని, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాల్లో ముందుండి ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇంచార్జి అరుణ, ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు వేదికలో విత్తనమేళా

### రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు



వనపర్తి అక్షిత ప్రతినిధి : వనపర్తి జిల్లా కొత్తకోట మండలం అమడ బాకుల రైతు వేదిక దగ్గర రైతు వేదికలో విత్తనమేళా– రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు అనే కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి జాస్మిన్ తెలిపారు. ఈ సందర్భంగా జాస్మిన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం– వ్యవసాయ శాఖ కేటాయించిన బీపీటీ 5204, ఆర్ ఎన్ ఆర్ 15048, హెచ్ ఎమ్ టి సోనా, జై శ్రీరామ్, కె ఎన్ ఎమ్ 1638, డబ్ల్యు జి ఎల్ 44, కె ఎన్ ఎమ్ 7715 సన్న రకాలు మాత్రమే సాగు చేయాలని తెలిపారు. అంతేకాకుండా పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయలు వంటి అన్ని రకాల విత్తనాలను అగ్రికల్చర్ డీలర్స్ ఈ కార్యక్రమంలో స్టాల్స్ రూపంలో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. రైతులు ఇక్కడ లభిస్తున్నటువంటి విత్తనాలు కొనుగోలు చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా అధిక యూరియా వాడడం వల్ల కలిగే నష్టాలు, నానో యూరియా వాడడం వల్ల లాభాల గురించి, యూరియా యాప్ గురించి, విత్తనాల లభ్యత గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గాయత్రి , గ్రామ ఉపసర్పంచ్ గోవు సుధాకర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ రవీందర్ రెడ్డి, గ్రామ నాయకులు, పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల జోలికొస్తే ఊరుకోం

### కవితమ్మ అండతో ఉద్యమిస్తాం

### తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : మడ్ ఫోర్ట్ అంబేద్కర్ హట్స్ బస్తీలో నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చి వేయాలనే ప్రభుత్వ ఆలోచన విరమించు కోక పోతే పేదల పక్షాన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవితమ్మ అండగా నిలబడి పోరాడుతారని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు,మంగళవారం బంజారా హిల్స్ లో పార్టీ ప్రధాన కార్యాలయంలో మడ్ ఫోర్ట్ అంబేద్కర్ హట్స్ బస్తీ వాసులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు, సుమారు 40 ఏళ్ళుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని పిల్లా పాపలతో పాటు జీవనం సాగిస్తున్న 650 కుటుంబాలను రోడ్డు మీద పడేసే ప్రభుత్వ చర్య దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు, సుమారు 2000 మంది పేద ప్రజలకు నీడ లేకుండా చేయాలని ప్రభుత్వం,కంటోన్మెంట్ అధికారులు దౌర్జన్యంగా మీ ఇళ్లను కూల్చి వేస్తామని బుల్డోజర్ లతో పేద లను భయ భ్రాంతులకు గురిచేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ళుగా 650 కుటుంబాలు బస్తీలో నివాసాలు ఏర్పాటు చేసుకుని, నల్లా కనెక్షన్లు, కరెంటు బిల్లులు, గ్యాస్ కనెక్షన్లు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఓటరు ఐడి కార్డులు ఇవే ఇళ్ళ పై కలిగి ఉన్నారని అటువంటప్పుడు వాళ్ళ ను ఉన్న ఫలంగా ఇళ్ళు కూల్చి వేస్తామని బెదిరించడం తగదన్నారు, స్థానిక శాసన సభ్యులు శ్రీ గణేష్ గత ఎన్నికల ముందు తనను గెలిపిస్తే ఇళ్లకు శాశ్వత పట్టాలు ఇప్పిస్తానని చెప్పి ఇప్పుడు ఆదుకోవడానికి రావడం లేదని బాధితులు వాపోతున్నారని ఇప్పటికైనా ఎమ్మెల్యే బాధ్యతా రాహిత్యాన్ని విడనాడి జోక్యం చేసుకుని పేదలకు అండగా నిలబడి పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు పేదలను కేవలం ఓట్లు వేసే యంత్రాల్లా చూడటం మాని పేదల జీవించే హక్కులు కాపాడాలని కోరారు, బస్తీ వాసులకు కష్టం కలిగిస్తే కవితమ్మ సహించారని, పేదల వ్యతిరేక చర్యలకు పూనుకుంటున్న ప్రభుత్వ వైఫల్యాలు ఎండ గట్టి బలమైన ఉద్యమం చేస్తారని హెచ్చరించారు, బస్తీ పేదల జోలికి వస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధం అవుతారని అన్నారు ప్రభుత్వం, అధికారులు పేదల ఇళ్ల జోలికి వెళ్ళమని హామీ ఇవ్వాలని లేదంటే ఆందోళనకు దిగుతామని స్పష్టం చేశారు, ఈ సమావేశం లో బాధితులు జంగమ్మ, లక్ష్మీ, సరస్వతి , మల్లమ్మ,నాయకులు,శివకుమార్,శ్రీనివాస్, యాదయ్య, సరిత, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి

### రోడ్డు భద్రత చర్యలను మరింత పటిష్టం చేయాలని ఆదేశం

### యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు

### అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచన



ములుగు, అక్షిత ప్రతినిధి: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత చర్యల బలోపేతం, మాదకద్రవ్యాల నియంత్రణ అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ, జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశాల్లో జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణ, మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా నివారణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తరచూ జరిగే రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రమాద ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, బ్లాక్ స్పాట్ల గుర్తింపు, రహదారులపై సైన్ బోర్డుల ఏర్పాటు, వేగ నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు వేగంగా అందుబాటులో ఉండేలా వైద్యశాఖ, ట్రాఫిక్ నియంత్రణలో పోలీస్ శాఖ, రహదారి నిర్వహణలో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ తదితర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్, ఎక్సైజ్, అటవీ, విద్య, వైద్య ఆరోగ్య శాఖలు ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యసనాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, ప్రజా ప్రదేశాల పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని, శాఖల మధ్య సమాచార మార్పిడి ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, డీఎస్పీ కిషోర్, డీఎంహెచ్‌వో, డీఈఓ, డబ్ల్యూటీ, డీవీల్పీవోతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.